
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
18 సెప్టెంబర్ 2025
Follow :



## ఘనంగా తెలంగాణ విమోచన దినం

**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(జనం సాక్షి) :**
తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని బిజెపి నాయకులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు. నియోజకవర్గ భాజపా ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి,మధుబన్ కాలనీలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో కార్యకర్తలతో కలిసి రక్తదానం చేశారు. మైలార్ దేవ్ పల్లి బిజెపి 2వ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో విమోచన దినం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాటేదాన్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బిజెపి రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, అడిగే రాజు, జోగు రవి రావుల భాస్కర్, మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొని 60 యూనిట్ల వరకు రక్తదానం చేశారు. రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి,అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. బుద్వేల్ గ్రామంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.మణికొండ మున్సిపాలిటీలో బిజెపి అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి, అనంతరం మర్రిచెట్టు కూడలి వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డితో సహా 75 వరకు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు శ్వేతా రవికాంత్ రెడ్డి, శ్రీకాంత్ స్వామి, వందన నగేశ్, కౌన్సిల్ సభ్యులు బీరప్ప, నేతలు సిద్ధప్ప, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో భాజపా అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం వెస్టెండ్ కాలనీ నిర్వహించిన రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, నరేష్ యాదవ్ ,శేఖర్ ముదిరాజ్, గోపి గౌడ్, ప్రశాంత్ నాయక్, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు. శంషాబాద్ లో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ
జన్మదినం పురస్కరించుకొని నర్కుడ గ్రామంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్ రాజ్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం లో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాన్న వాళ్ళ కుమార్ యాదవ్, మాజీ జోకర్ ఎంపిటిసి బుక్క ప్రవీణ్ కుమార్, శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు దేవేందర్, నర్కుడ మాజీ సర్పంచ్ సునీగంటి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్‌లో రైతు దీక్షకుపెరిగిన మద్దతు





- ప్రభుత్వానికి పట్టని రైతుల గోస,
- 22 నెలల పాలనలో అన్ని వర్గాల రాష్ట్ర ప్రజల పరిస్థితి అధ్వానం. మంత్రుల మాటలకు విలువివ్వని సి.ఎం.
- రైతు దీక్షకు మద్ధతు తెలిపిన మాజీ మంత్రి, శశాన సభ్యులు మల్లారెడ్డి.

**ఘట్కేసర్ సెప్టెంబర్, 17 (జనం సాక్షి) :**
రైతులకు రుణమాఫీ విడుదల చేసే వరకు వారి వెంటే ఉంటానని మాజీ మంత్రి మల్లారెడ్డి వాగ్దానం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేసిన మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వచ్చి 22 నెలలు గడుస్తున్నా ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతులకు ఇప్పటివరకు రైతు రుణమాఫీ చేయడంలో విఫలమైందని మాజీ మంత్రి మల్లారెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలు గడుస్తున్నా ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతులకు ఇప్పటివరకు రైతు రుణమాఫీ చేయడంలో విఫలమైందని ఆయన మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కష్ట పెడుతున్నదని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దారని తెలిపారు. 22 నెలల ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతుల 1189 మంది రైతులు అధికార చుట్టూ, మంత్రుల జుట్టు తిరిగిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పరిస్థితి అధ్వానం మంత్రులు, శాసన సభ్యుల మాటలకు విలువివ్వని సి.ఎం అని, అవసరమైతే స్వయంగా మంత్రుల దగ్గరికి ముఖ్యమంత్రి వద్దకి తీసుకువెళ్లి రైతులకు రుణమాఫీ ఇచ్చేవరకు పోరాడుతానని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి రైతులందరిని తీసుకువెళ్లి పోరాటం చేసి న్యాయం చేయిస్థానాని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి, మంద సంజీవరెడ్డి, ఘట్కేసర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఘట్కేసర్ మాజీ వైస్ చైర్మన్ పలుకుల మాధవరెడ్డి, పోచారం మాజీ వైస్ చైర్మన్ రెడ్డియానాయక్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, చందుపట్ల వెంకటరెడ్డి, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకులు సామల సందీప్ రెడ్డి, మండల నాయకులు మున్సిపల్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గోని మద్దత్తు తెలియజేసారు.

## జెండా ఆవిష్కరించిన తాహసిల్దార్ దీపక్ సామ్ సన్



**కొడంగల్, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** తెలంగాణ రాష్టం ప్రభుత్వం 17 వ తేదీని ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవాలనే నేపథ్యంలో కొడంగల్ పట్టణ కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ దీపక్ సామ్ సన్ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ అనిత, ఆర్ఐ రాఘవేందర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### స్వేచ్ఛా సమాజం కోసం అమరవీరుల

## త్యాగాలను స్మరించుకుందాం

### మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తిలి అనంత రెడ్డి

**చేవెళ్ల, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** సెప్టెంబర్ 17 స్వేచ్ఛా సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునే రోజని చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరంకుశ నిజాం పాలనకు తలవంచిన రోజు%ౌ%రాక్షస రజాకర్ల పైశాచిక కరాల కృత్యాలకు చరమగీతం పాడిన రోజని, నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చిన రోజు, సర్దార్ వల్లభభాయి పటేల్ గారి ఉక్కు సంకల్పం, భారత మిలటరీ ధైర్య సాహసాలు, తెలంగాణ ప్రజల పోరాటాలు, ఎందరో వీరుల అహుతులు ఈ సమస్తం కలిసి తెలంగాణ విమోచన సాధించిన చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం. తెలంగాణ గర్వదినం మాత్రమే కాకుండా, స్వేచ్ఛా సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునే పవిత్రమైన రోజు కూడా.ఈ సందర్భంగా అమరవీరులందరికీ హృదయ పూర్వక నివాళులు అర్పిస్తూ...తెలంగాణ ప్రజలందరికీ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, నర్సింహా రెడ్డి, కుంచం శ్రీనివాస్, శర్వలింగం, మాణిక్య రెడ్డి, ఇంద్రసేన రెడ్డి,, జై శంకర్, ఆల్లాడ శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, కృష్ణ గౌడ్, అశోక్, గుడుపల్లి మధుసూదన్ రెడ్డి, పేదోళ్ల కృష్ణ, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, చేగురి ప్రవీణ్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# స్వచ్ఛతతో పల్లెలు మెరువాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి)** స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా స్వచ్ఛతా హి, సేవ-2025 కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతతో గ్రామీణ ప్రాంతాలు పల్లెలు మెరవాలన్నారు స్వచ్ఛతోత్సవ ఇతివృత్తంతో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు, 15 రోజుల పాటు జిల్లాలోని అన్నీ మండలాలు, అన్నీ గ్రామాలలో ఈ కార్యక్రమం పకడ్బందీగా జరగాలన్నారు ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు ఈ 15 రోజుల్లో అన్నీ గ్రామాల లో కార్యక్రమం నిర్వహించాలని అందులో ముఖ్యంగా చెత్త పేరుకు పోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ కార్యాల యాలు మరియు విద్యాసంస్థలు మరియు ఇతర ప్రాంతాలను శు భ్రపరచడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, పారిశుద్ధ్య కార్మికులకు కిట్ లను అందజేసి , సఫాయి మిత్ర సూరక్షా శిబిర్ కార్యక్రమం, శ్రమదాన కార్యక్రమాలు, చెత్త నుంచి కళాకృతులు తయారు చేయడం, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు మరియు పాఠశాలలు, గ్రామాలలో స్వచ్ఛతా ర్యాలీలు, స్వచ్ఛతా ప్రతిజ్ఞలు,విద్యార్థులు,



మహిళా సంఘాలతో కలిసి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు పాఠశాల విధ్యార్థులకు వ్యాసరచన , స్వచ్ఛత పై చిత్రలేఖన పోటీలు నిర్వహించే విధంగా గ్రామ పంచాయతీలలో యువత, స్వయం సహాయక సంఘాలు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో చేపట్టాలని, మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారులు మరియు మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ డిఆర్డిఓ సిహెచ్. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిపివోల నియామకం హర్షనీయం

• మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**కేశంపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు జిపిఓ లను నియమించడం హర్షనీయమని మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిపివో లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ది ప్రజా పాలన అని అన్నారు. ప్రజా పాలనలో గ్రామాలలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జిపివో లను నియమించిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అజాం అలీ, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## తహసిల్దార్ చేసిన సేవలు మరువలేనివి

• మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**కేశంపేట్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** తాహసిల్దార్ ఆజాం అలీ మండల ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. కొందుర్గు మండలానికి బదిలీపై వెళుతున్న తహసిల్దార్ ను మాజీ జెడ్పీటిసి విశాల మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసిన అధికారి తహసిల్దార్ అజాం అలీ అని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మచ్చలేని మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు. నిస్వార్థంగా సేవలు అందించే ప్రభుత్వ అధికారులను ప్రజలు ఎల్లప్పుడూ స్మరించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి , సీనియర్ నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి , మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ పిఎస్ పరిధిలో మహిళా

### అత్యాచారం, హత్య



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని ని మహిళా అత్యాచారం హత్య కలకలం రేపింది. కిస్మత్ పుర బద్వేల్ బ్రిడ్జి కింద మహిళ మృతదేహం చూసిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు అందించడంతో వెంటనే క్లూస్ టీం తో చేరుకున్న రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్టో మృతదేహా ఆనవాళ్లను పరిశీలించారు. మహిళా వివస్త్రంగా, కుళ్లిపోయి ఉండడంతో ఎక్కడో అత్యాచారం చేసి ఇక్కడ మృతదేహాన్ని వదిలేసి వెళ్లారని ఇన్స్పెక్టర్ తెలిపారు. మహిళ వయసు సుమారు 25 నుంచి 30 ఏళ్ల వరకు ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా అదృశ్య కేసులు పరిశీలిస్తూ దర్యాప్తు చేపడుతున్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**కేశంపేట్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల ఆదరణలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ అజాం అలీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఎంపీహెచ్ఈవో శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ సర్పంచులు యెన్నం శ్రీధర్ రెడ్డి, తలసాని వెంకట్ రెడ్డి, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



**కాకునూరులో:** ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శి ధనుంజయ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తైద పర్వతాలు, మండల కాంగ్రెస్ కిసాన్ సేల్ అధ్యక్షులు కోడూరు రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోడూరు శ్రీశైలం , కోరే సత్యనారాయణ, గోపని భీమయ్య , కర్రోళ్ల శివశంకర్, ఎదిరే శ్రీశైలం , సొంటి చెన్నయ్య, తాళ్ల రామస్వామి గౌడ్, కర్రోళ్ల సాయిలు పాల్గొన్నారు. **సంగెంలో..** ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి సందీప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇబ్రహీం, కుమ్మరి నవీన్, కిష్టయ్య, శ్రీను, జాఫర్, రమేష్, అహ్మద్ , యాదయ్య, జాఫర్ ఖాన్ , సాదిక్ , జంగయ్య, పాండు, నర్సింగ్, గుండె మోని పాండు, నరసింహ, రత్నాకర్, జంగయ్య, రామచంద్రయ్య, బాలరాజ్, కృష్ణయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్చన , మల్లేష్, రేణుక, మంజుల, సురేష్ పాల్గొన్నారు.

**కొండారెడ్డిపల్లిలో:** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి స్వరూప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కానం ప్రేమ్ కుమార్ గౌడ్, త్రిప్పిశెట్టి సుదర్శన్, గంగిడి గోవర్ధన్ రెడ్డి, ఏర్పుల లింగం , బుర్రి శంకరయ్య గౌడ్ , కుమ్మరి బాలరాజ్, దశరథ్, ఖాజా పాషా , రాజు, రామస్వామి, తక్రుబ్, శ్రీశైలం పాల్గొన్నారు.

## విరాట్ విశ్వకర్మ యజ్ఞమహొత్సవంలో పాల్గొన్నా యం

### ఎల్ఏ బండారి



**ఉప్పల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** శ్రీ విరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం లో విశ్వకర్మ కమిటీ ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ పరిధిలోని శ్రీనివాస పురం లో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞమహొత్సవం ముఖ్య అతిథిగా హాజరై న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన గారు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు , ఏపూరి సోమన్న, పవన్ , చాంద్ పాషా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు బీజేపీ నాయకుడు గడ్డం సాయి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ చారి ,రామచంద్ర చారి ,కోటేశ్వర చారి ,కుమార్ చారి ,నాగరాజు చారి , కాసోజు నర్సింహ చారి , వారి ఇతర కమిటీ సభ్యులుతో కలిసి పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి కాపీ నీ బండారి రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేసిన ఉప్పల్ యంఆర్ఓ వాణీ



**ఉప్పల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ఇటీవల మరణించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజి రెడ్డి కి అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన తీర్మాన కాపీనీ వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఉప్పల్ యంఆర్ఓ వాణీ ,అధికారులు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ బండారి రాజిరెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు అందించిన నిరుపమాన సేవలను స్మరిస్తూ, 2025 ఆగస్టు 31వ తేదీన తెలంగాణ శాసన సభ ఘనంగా నివాళులర్పించింది అని. మాజీ సభ్యులు శ్రీ బండారి రాజిరెడ్డి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. అను సంతాప తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించి, శ్రీ బండారి రాజిరెడ్డి గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొద్దిసేపు మౌనం పాటించారు అని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## సమర్ధవంతమైన నేత దేశప్రధాని మోదీజీ

• బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి




**వికారాబాద్ సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కేక్ కటింగ్ చేసి ప్రధాని పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... భారత దేశం సమర్ధవంతమైన నాయకుని నాయకత్వంలో సురక్షితంగా ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని, జాతిని జాగృతం చేస్తున్న నాయకుని పాలనలో ఉండటం అదృష్టంగా భవిస్తున్నామని, అలాంటి నేత ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ... అఖండ భారత్ నిర్మాణంలో అగ్రస్థానంలో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పదాధికారులు, బిజెపి సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ అందజేత

**కేశంపేట, సెప్టెంబర్ 17( జనంసాక్షి) :** మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షులు తోట వెంకటేష్ ముదిరాజ్ నిర్ధవెళ్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, క్రైయిన్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, ఉమాపతి, జంగయ్య, నాగరాజు, ఫైజల్ ఖాన్ , నిరంజన్, చందు, అశోక్, పద్మాజీ, మహేష్, యాదయ్య పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్ పేట్ మండలంలో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. మండల కార్యాలయం వద్ద ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, మండల పరిషత్‌లో ఇంచార్జి ఎంపీడీఓ సంపత్ కుమార్, ఎం ఈ ఓ కార్యాలయం లో కమలాకర్, మండల సమాఖ్య వద్ద జిల్లా అధ్యక్షురాలు అజయ లక్ష్మి, పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి హాజ రయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యంయన్ఆర్ జ్యోతి జాతీయ జెండాను ఆవిష్క రించి,తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించడం వెనుక ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17, 1948 నాడు నిజాం రాచరికానికి తెరపడిన ఈ చారిత్రక రోజు,అనేక త్యాగధనుల పోరాటం ఫలితంగా ప్రజాస్వామ్యానికి నాంది పలికిన రోజు. ఆ శక్తి,ఆ త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నాము. ప్రజల అభి ప్రాయాలు,అవసరాలను ప్రధానంగా తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పారదర్శకత,బాధ్యత గల పాలన కొనసాగుతుంది అని




అన్నారు. రైతులకు, మహిళలకు,విద్యాకు,వైద్య రంగానికి పెద్దపీట వేస్తూ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడు తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నేటి నుండి అక్టోబర్ 2 తారీకు వరకు జరిగే స్వచ్ఛత హి సేవ -2025 కార్యమానికి సంబంధించిన పోస్టర్ మున్సిపల్ కమిషనర్ ఎం ఎన్ ఆర్ జ్యోతి ,జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ ,మహిళ బ్యాంకు మేనేజర్ సుమతి, వా ర్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్ల కురుమల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




**బొంరాస్ పేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండల పరిధిలోని నాందార్ పూర్ గ్రామానికి చెందిన కురువ మల్లప్ప, రాయి కంటే ఎల్లప్పకు చెందిన దాదాపు 70 గొర్రెలు ఆగస్టు 28న జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో చనిపోయాయి. స్థానిక గొల్ల కురుమ సంఘం నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర గొల్ల కురుమల సంఘం అధ్యక్షుడు ఏగే మల్లేశం బుధవారం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 50,000 చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం,జనరల్ సెక్రెటరీ బండారు నారాయణ,వైస్ ప్రెసిడెంట్ కిష్టగోని సదానందం, సెక్రటరీ నరసింహ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జయ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గొల్ల కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**తాండూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో ఐక్యం చేయడం కోసం ఆనాటి సాయుధ పోరాటాల ఫలితమే నేటి జాతీయ సమైక్య దినోత్సవమని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహ ప్రిన్సిపాల్ మేఘవత్ నరేష్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహంలో ప్రిన్సిపాల్ మేఘవత్ నరేష్ తెలంగాణ సాయుధ పోరాటం చేసిన అమరవీరులను స్మరిస్తూ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సురేష్,, డి డబ్ల్యు కృష్ణ, ఉపాధ్యాయులు ఉస్మాన్,, రాజిరెడ్డి,మహేష్, చంద్ర శేఖర్,రాఘవేందర్, కార్తిక్ ,షరీఫ్, ఫర్జానా, ప్రేమ, స్వరూప, స్వప్న, గీత రాణి,సంధ్య, బసంత్,పిడి. రామయ్య ,హెచ్.ఎస్ శిరీష , అంబినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**తలకొండపల్లి సెప్టెంబర్17(జనంసాక్షి):** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను తలకొండపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న విష్ణుమూర్తి,దుగ్గపురం పాండు,లను జ్ఞాపికలను బహుకరించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం మండల అధ్యక్షులు మకాన కిరణ్ కుమార్ మాట్లాడుతూ..అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నిబద్ధతతో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకున్నారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో వీరి కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయల బృందం,మాల మహానాడు సంఘం మండల ఉపాధ్యక్షులు కట్టు మాల కృష్ణయ్య,కట్టు మాల విజయ్,కట్టుమాల సాయిలు,ఆలయ కమిటీ చైర్మన్ కట్టుమాల మధు,వైస్ చైర్మన్ వడ్డేమోని నరసింహ, జూలపల్లి యాదయ్య,తుమ్మ రమేష్,తుమ్మ నరసింహా,తుమ్మ నితీష్,కొమిరే వంశీ, జూలపల్లి సాయి,కట్టుమాల సాయి,తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాల ఉత్పత్తుల తయారిపై శిక్షణ

- వ్యాపార అభివృద్ధిపై మహిళలకు శిక్షణ
- చిరుధాన్యాల ఉత్పత్తులతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు
- వికారాబాద్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దీప్తి సిర్ల



**పెద్దేముల్, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** నిర్మాణ్ ఎన్జీఓ ఆధ్వర్య ంలో సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చిరుధాన్యాలతో వివిధ ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ దీప్తిసిర్ల పేర్కొన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన బడుగు, బలహీన వర్గాల మహిళల ఎదుగుదలకు నిర్మాణ్ ఎన్జీవో కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు చిరుధాన్యా లతో వివిధ రకాల ఆహార ఉత్పత్తిల తయారీపై శిక్షణ ఇచ్చి, మార్కెట్లో అమ్ముకోవడానికి మద్దతుగా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఇందులో భాగంగా కమ్యూనికేషన్స్, వ్యాపార వృద్ధి పట్ల మహిళలకు అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. చిరుధాన్యాలతో వచ్చే ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9704 003144 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

## ప్రతి విద్యార్థి మొక్కను నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలి

- వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసు కోవాలని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాందార్ పూర్ ప్రాథమికొన్నత పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా" ఏక్ పేడు మాకే నామ్"లో భాగంగా ప్రతి విద్యార్థి తల్లి దండ్రుల పేరు మీద మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు రవీందర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ జయకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, ప్రధానోపాధ్యా యుడు రామయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, నాయకులు నరసింహనాయుడు,దేశ్య నాయక్ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**మర్పల్లి సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగాటీ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిపారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి తండ్రి కొడుకు మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

**నిజాంపేట్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంలో దుండిగల్ మోతి చెరువులో గణనాధుని నిమజ్జనం సందర్భంగా చిన్నపిల్లలు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని ట్రాలీ ఆటోలో చిన్న పిల్లలు గణనాధుని తీసుకెళ్తుండగా చెరువు దగ్గర నిమజ్జనం చేస్తుండగా ఆటోను ముందు తీసుకెళ్లి రివర్స్ తీసుకునీ సందర్భంలో ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి దొర్లి చెరువులో పడడంతో ఒకే కుటుంబం దుండిగల్ కి చెందిన , శ్రీనివాసు, ఆయన 7 సంవత్సరాల కుమారుడు వెస్లీ ఇద్దరు చెరువులో పడి మరణించిన విషయం అందరికీ విధితమే. ఈ మేరకు వారి కుటుంబం కు ఆర్థిక సాయం అందించడం కోసం దుండిగల్ కు చెందిన స్థానిక నాయకులు, ముఖ్యంగా టిపిసిసి ప్రచార కమిటీ మెంబర్ లద్ధిపీర్ల నర్సింగ్ గౌడ్ నేతృత్వంలో బుధవారం దుండిగల్ గ్రామంలో మొత్తంగా 85,000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం కింద అందరూ కలిసి బాధిత కుటుంబానికి, మృతుడు శ్రీనివాస్ భార్య సోనూకు ఆమె కుల పెద్దలు బుడగ జంగాల ప్రతినిధుల సమక్షంలో అందజేశారు. సహాయం అందించిన వారిలో మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి 5,000 , ఎల్ .బిక్షపతి గౌడ్ 5,000,శాంత కుమార్ 10,000, లు అందించగా మరో 65,000 రూపాయలు అదనంగా కలిపి లద్ధిపీర్ల నర్సింగ్ గౌడ్ మొత్తంగా 85,000 అందజేశారు . ఈ సందర్భంగా నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ వారి కుటుంబానికి జరిగిన నష్టం తీర్చలేనిదని, భగవంతుడు వారి కుటుంబాన్ని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, మనోధైర్యాన్ని ఇచ్చి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్ పోచంపల్లి పాలకుర్తి ప్రవీణ్ గౌడ్, ఎం .వెంకటేష్ గౌడ్ , తో పాటు కప్పురి శంకర్, సీతారాములు, మోసయ్య తదితరులు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



**బొంరాస్ పేట,సెప్టెంబర్ 17(జనంసాక్షి):** గుర్తుతెలియని వాహనం ఢీకొని యువ కుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి చౌదర్పల్లి గేటు సమీపంలో చోటు చేసుకుంది.ఎస్సై బాల వెంకట రమణ తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన ఊట్కూరు కనకప్ప(40) హైదరాబాదులో మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడని సొంత పని నిమిత్తం స్వగ్రామానికి TS34దీ1875 బైక్ పై వెళుతూ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతి చెందినట్లు వెల్లడించారు.మృతుడి సోదరుడు ఆశప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# విశ్వకర్మల అభివృద్ధికి తోడ్పాటు

- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి




**తాండూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి):** విశ్వకర్మల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూర్ ఖంజాపూర్ పరిసరాలోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీర బ్రహ్మం గారి గుట్టపై విశ్వకర్మ సంఘం వారు విశ్వకర్మ జయంతి సందర్భంగా వారి ఆహ్వానం మేరకు పట్నం మహేందర్ రెడ్డి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి పూజా, హెూమం కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా .తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో విశ్వకర్మ లకు 3 ఎకరాల స్థలము కేటాయించి స్థలము యజమానికి 10 లక్షల రూపాయలు ఇచ్చిన మాటను గుర్తు చేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నిధుల ద్వారా విడుతలా వారీగా శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మం గారి గుట్ట వరకు నిధులు కేటాయించి విశ్వకర్మ ల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తాటికొండ స్వప్న పరిమల్,మాజీ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి,సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ చారి మాజీ కౌన్సిలర్ . శ్రీనివాస్, భగవాన్, పునీత్ కుమార్, సంకేత్, ఆనంద్ గౌడ్, పాల్గొన్నారు.

## ఆర్ఎస్ కే ఆద్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

- పాఠశాలకు ఫర్నిచర్ అందజేత
- ఆర్.ఎస్.కే ఫౌండేషన్ చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్

**తాండూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. బుధవారం ఆర్.ఎస్.కే ఫౌండేషన్ అద్వర్యంలో బషీరాబాద్ మండల్ దామర్ చెడ్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కీ ఆఫీస్ అల్మరా అందజేశారు. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆర్.ఎస్.కే ఫౌండేషన్ చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్ మరియు సభ్యులు కలిసి ఉపాధ్యాయలకు సత్కరించారు.ఈ సందర్భంగా ఆర్.ఎస్.కే ఫౌండేషన్ చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమన్నారు. ఆర్ఎస్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమం చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.కే ఫౌండేషన్ చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్, సభ్యులు రఘునాథ్ రెడ్డి, సోమా శేఖర్, సత్యవర్ధన్ రెడ్డి, దామర్ చెడ్ శంకర్ స్వామి గారు, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల భారీ ర్యాలీ

- మతోన్మాదుల రా చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారు
- ఎల్బీనగర్ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి



**హయత్ నగర్ సెప్టెంబర్ 17(జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి శేషరా జుపల్లి శ్రీదేవి అధ్యక్షతన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, ఏఐటియుసి ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్ లు జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుండి దేశ స్వాతంత్రం సాధించాక నిజాం హైదరాబాద్ సంస్థానం ప్రత్యేక దేశం గా ఉన్నతరుణం లో గ్రామాల్లో ఉన్నటువంటి భూస్వాములు, జమీందారులు, జాకీర్దారులు, రజాకారుల వలన వెట్టికి గురవుతూ బానిసత్వం, అంటరానితనం తో విలవిలలాడుతున్న జనానికి ఆంధ్ర మహాసభ ఒక దిక్సూచి నిచ్చిందని అన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మక్దూం మోహిద్దీన్, బీంరెడ్డి నరసింహా రెడ్డి సారథ్యం లో ప్రతి గ్రామ గ్రామాన కమిటీలను ఏర్పాటు చేసి దున్నే వాడికి భూమి కావాలని, బానిసత్వం నుంచి విముక్తి కావాలి, స్వేచ్ఛా స్వాతంత్రం కావాలనే ఉద్దేశం తో క్రూరమైనటువంటి అణిచివేత పాలన కొనసాగిస్తున్న నిజాం సర్కార్ పైన విరోచితమైన పోరాటాన్ని సాగించారని వారన్నారు. ఈ నేపథ్యం లో అప్పటి ప్రభుత్వ విప్ అయినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ మోసపూరిత చర్యల వల్ల ఎక్కడ కమ్యూనిస్టులు నిజాం సంస్థానాన్ని స్వాధీనం చేసుకుంటారనే దురుద్దేశంతో, నిజాం గవర్నర్ పదవి ఇచ్చి లోపాయి కారి ఒప్పందం ద్వారా భారత దేశంలో విలీనం చేసినటువంటి రోజు అది అని పేర్కొన్నారు. ఈ విరోచితమైనటువంటి పోరాటం లో వేలాది మంది ప్రాణ త్యాగం చేసినటువంటి చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానిది అని తెలియజేశారు. ఆ పోరాట మూలాలతోనే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడానికి చుక్కాని లాంటిదని, ఇలాంటి మహత్తరమైనటువంటి పోరాటాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి తెలంగాణ విమోచన దినాన్ని, విలీన దినంగా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలలో చిచ్చుపెట్టే విధంగా ఈ పోరాటాన్ని హిందూ, ముస్లింల కొట్లాటగా చిత్రీకరించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో మారుమూల గ్రామాలలో ఏ పల్లెకి పోయినా చరిత్ర సజీవ సాక్షాలు ఇప్పటికీ ఉన్నాయి. బైరాన్ పల్లి, కడవెండి, గుండ్రాంపల్లి, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక గ్రామాలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి వారి పోరాట పటిమలు సజీవంగా నిలిచి ఉన్నాయి. ఖబర్దార్ మతోన్మాదుల రా చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారు, మన పక్కనే ఉన్నటువంటి శ్రీలంక నిన్న జరిగినటువంటి నేపాల్ అంత ముందుకు జరిగినటువంటి బంగ్లాదేశ్ చరిత్రలను ఒక్కసారి గుర్తు చేసుకోండి సజీవ సాక్షాలు అయినటువంటి చరిత్రను మార్చే శక్తి ఎవరికీ లేదు అవి సజీవంగా ఉంటాయన్నారు. ఇప్పటి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరపాలి. తెలంగాణ సాయుధ పోరాటాన్నీ భవిష్యత్ తరాలకు నిజాన్ని పోరాట స్ఫూర్తిని అన్యాయం, నిరంకుశం పైన ఎలా పోరాడాలో స్ఫూర్తిని నింపే విధంగా పాఠ్యాంశం లో చేర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నె సుజాత, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మండల కార్యదర్శి సరిత, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు, బిఓసి రాష్ట్ర సమితి సభ్యులు మందుల కృష్ణ, శాఖ కార్యదర్శులు సౌజన్య, రాములమ్మ, సౌజన్య, సామేలు, వెంకన్న, శ్రీను, సైదులు, పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్స్ వెంకట్, బాలరాజు, పద్మ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి రూ.10 లక్షల విలువ చేసే కృత్రిమ అవయవాలు

- రెండు కాళ్లు కోల్పోయిన ఉచితంగా అందజేసిన నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** రాజస్థాన్‌లో జరిగిన రైలు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన వరంగల్ జిల్లా హనుమకొండ దామెర మండలం నివాసి గుండెటి ఉమ మహేష్ కుమారుడు గుండెటి రాహుల్‌కు హైదరాబాద్‌లోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యు లు కృత్రిమ అవయవాలు అమర్చారు. ఈ నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.10 లక్షల విలువ చేసే ఈ అత్యాధునిక కృత్రి మ అవయవాలను పూర్తిగా ఉచితంగా అందించా మని తెలిపారు. రాహుల్ తన చదువులు కొనసా గించేందుకు, సాధారణ జీవితాన్ని గడపేందుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలియజేస్తూ రాహుల్ కు శస్త్రచికిత్స చేసిన ఆర్థోపెడిక్ వైద్య బృందాన్ని చంద్రశేఖర్, ఆసిఫ్, సందీప్‌లను అభినందించారు. రాహుల్ కుటుంబ సభ్యులు మాట్లా డుతూ కష్టకాలంలో నిమ్స్ వైద్యులు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.10 లక్షలు సహాయం అందించిన గౌరవ ముఖ్య మంత్రికి, ఆరోగ్య శాఖ మంత్రికి నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్పతో పాటు ఆర్థోపెడిక్ విభాగ వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాహుల్ ప్ర స్తుతం రాజస్థాన్‌లోని కోటలో ఇంటర్ చదువుతున్నాడు. 2024 నవం బర్ 2న దీపావళి సెలవులు ముగించుకుని వరంగల్ నుండి రాజస్థాన్ వెళ్తున్న సమయంలో మధ్య ప్రదేశ్‌లోని శ్యామ్‌గడ్ వద్ద రాత్రి 12 గంటల సమయంలో దుండగులు రన్నింగ్ ట్రైన్ నుంచి తోసివే యగా, అతని కాళ్లపై మరో రైలు దాటింది. ఈ భయానక ప్రమాదంలో రాహుల్ రెండు కాళ్లు కోల్పోయాడు.

# పేర్కంపల్లి, ముద్దాయి పేట వాసులను పరామర్శించిన పట్నం



**తాండూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి):** అనారోగ్యంతో , ప్రమాదవ శాత్తు కిందపడి తీవ్ర గాయాల పాలైన యాలాల మండలంపేర్కంపల్లి, ముద్దాయిపేట గ్రామాలకు చెందిన బీ.జె యాదప్ప, భాగ్యమ్మలను తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. యాదప్ప, భాగ్యమ్మలు వికారాబాద్ లోని మేడిక్యూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న మహేందర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. రాష్ట్ర టిపిసిసి ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు తాండూర్ సీనియర్ నాయకుడు గడ్డలి రవిందర్, మాజీ కౌన్సిలర్. ఆయనతో ఉన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండా ఆవిష్కరణ

**శంకర్ పల్లి సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా శంకర్ పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం తహసీల్దార్ సురేందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్,ఇంచార్జి ఎంపిడిఓ గోపాలకృష్ణ, ఎంపీఓ గిరిరాజ్, డిప్యూటీ తహసీల్దార్ బాలకృష్ణ రెడ్డి, ఆర్ఐలు తేజ, సుప్రియ,నాయకులు గోపాలరెడ్డి, ఎ పి ఓ నాగభూషణం, ఎ పి ఏం రవీందర్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యం సమానత్వం న్యాయ విలువలతో కూడిన పాలన

- సమాజ సేవే ఉద్యోగి లక్ష్యం
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సంధార్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి నిర్వహించారు, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ రోజు ఉదయం 8:45 గంటలకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్.పి.) నారాయణ రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ రోజున రాష్ట్రం ప్రజాస్వామ్య, సమానత్వ, న్యాయ విలువలతో కూడిన పాలనలోకి అడుగు పెట్టిందని గుర్తు చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రజాపా లన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడు తూ, “ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలనే ఉత్సాహంతో విధులలో చేరామో, అదే ఉత్సాహాన్ని చివరి వరకు కొనసాగించాలి” అని పిలుపునిచ్చారు. తెలంగాణను అభివృద్ధి చెందిన రాష్ట్రం గా నిలబెట్టడానికి మన వంతు కృషిని నిస్వార్థంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ బి.రాములు నాయక్, వికారాబాద్ డి.ఎస్.పి ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఆర్. డి.ఎస్.పి వీరేష్, ఇన్స్పెక్టర్ అధికారులు, ఆర్ ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆక్సిడెంట్ కేసులో రెండు సంవత్సరాలు జైలు శిక్ష

- 1000 రూపాయలు జరిమానా

**కొడంగల్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ఆక్సిడెంట్ కేసులో రెండు సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయలు జరిమానా విధించిన కొడంగల్ మెజిస్ట్రేట్ శ్రీరామ్ సార్ గారు కొడంగల్ ఎస్సై సత్యనారాయణ తెలిపిన సమాచారం మేరకు తేదీ 11 6 2019 కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన దత్తు బీములు ఫిర్యాదు మేరకు బీములు కుమారుడైనటువంటి దత్తు చందు చందు మరియు కొత్తపల్లి గ్రామానికి చెందిన గొల్ల మారుతి మరియు హస్నాబాద్ గ్రామానికి చెందిన చెట్టు కింది సురేష్ కొడంగల్ నుండి ట్రాక్టర్ డీజిల్ కోసము బైకు TS 34B 4581 పైన రాత్రి 11 గంటలకు డీజిల్ తీసుకొని వస్తుండగా మార్గమధ్యలో పర్సాపూర్ గ్రామ శివారులో ఒక లారీ (KA 32D1661)ఎదురుగా కోసిగి నుండి కొడంగల్ కు వస్తుండగా బైకుకు టక్కరి ఇవ్వగా దత్తు చందు మరియు గొల్ల మారుతి చనిపోయినారని మరియు సురేష్ కు దెబ్బలు తగిలి రక్త గాయాలు అయినాయి ఈ యాక్సిడెంట్ లో డీజిల్ డబ్బా దత్తు చందు గొల్ల మారుతి పైన డీజిల్ పడి స్పార్క్ రావడంతో వారు అక్కడికక్కడే చనిపోయినారు చెట్టు కిందికి సురేష్ కు రక్త గాయాలు అయినాయని అని దత్తు బీములు ఫిర్యాదు మేరకు కొడంగల్ పోలీసు ఎస్ఐ లక్ష్మణ్ కేసు 79/2019 u/ 304 A 338 ఐసీసీ సెక్షన్ ప్రకారం రిజిస్టర్ చేయడం జరిగింది అన్నారు. తదుపరి నాగేశ్వరరావు కేసును విచారించి చార్జిషీట్ కోర్టులో దాఖలు చేయగా మేజిస్ట్రేట్ గారు వాదపు వాదనలు విన్న తర్వాత అభినయ్ పిపి సహాయంతో ముద్దాయికి రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగింది ఈ కేసులో నేరస్థుడికి శిక్ష పడే విధంగా విధంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభినయ గారు ఎస్ఐ సత్యనారాయణ , సీడీవో రమేష్ సహాయ సహకారాలు అందించడం జరిగిందనీ తెలిపారు.

# అక్టోబర్ 9 నుంచి హయత్ నగర్ జోన్ఎస్‌జిఎఫ్ గేమ్స్

- హయత్ నగర్ జోన్ సెక్రటరీ నిర్మల



**హయత్ నగర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హయత్ నగర్, అబ్దుల్లాపూర్మెట్ మండల లోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం లో అక్టోబర్ 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఎస్ జి ఎఫ్ గేమ్స్ జరుగుతాయని హయత్ నగర్ జోన్ సెక్రటరీ నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ జోనల్ స్థాయి పోటీలు సకాలంలో సక్రమంగా నిర్వహించాల్సిందిగా వారు కోరారు. ఎంపికైన జిల్లా జట్టును జిల్లా స్థాయిలో జరిగే పది జోన్ల స్థాయిలో పాల్గొనేటట్టు పాఠశాలల క్రీడాకారులకు సహాయం చేయవలసిందిగా వారు తెలిపారు. 09-10-2025 తేదీ 17 సంవత్సరాల, 14 సంవత్సరాల బాల బాలికలకు, కబడ్డీ వేదిక జెడ్ పి హెచ్ ఎస్ బాటసింగారం. బాల బాలికలు ఏడు మంది టీమ్ మాత్రమే పాల్గొనాలి, టోర్నమెంట్ కం కబడ్డీ సెలెక్షన్స్, కబడ్డీకి ఎంట్రీ చివరి తేది అక్టోబర్ 5వ తేదీ, స్పాట్ ఎంట్రీ ఉండదు. ఖో ఖో వేదిక వర్డ్ అండ్ డీడ్ స్కూల్ హయత్ నగర్ తేది 10-10-2025 జరుగును. వాలీబాల్ వేదిక వర్డ్ అండ్ డీడ్ హయత్ నగర్, తేదీ 11-10-2025 జరుగును. అండర్ 14 వయసు పుట్టిన తేదీ 01-01-2012. తర్వాత జన్మించి ఉండవలెను, అండర్ 17 వయసు పుట్టిన తేదీ 01-01-2009 తర్వాత జన్మించి ఉండవలెను. కబడ్డీకి అండర్ 14 బాయ్స్, గర్ల్స్ బరువు 45 కిలోలు ఉండవలెను. కబడ్డీ కి అండర్ 17 బాయ్స్, గర్ల్స్ 55 కేజీలు ఉండవలెను. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రమాదేవి, పీడీలు ఉషా కిరణ్, జగన్మోహన్ రెడ్డి, చంద్ర మోహన్, నరసింహారావు, రూబీ వెంకటేశ్వర్లు, స్వాములు సాయిరాం, నరేష్, గోపి, మల్లేష్, శ్రీను, నాగ సిద్ధిష్, మహేష్, భవాని, అమృత, మల్లేష్, చంద్రశేఖర్ రెడ్డి, ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** దుద్యాల మండల కేంద్రంలో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని సిపి ఎం జిల్లా నాయకులు బుస్స చంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికై భుక్తికై వేటిచాకిరీ విముక్తికై కమ్యూనిస్టులు చేసిన త్యాగాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రమేష్,రవి,పెంటప్ప, ఉన్నారు.



**హయత్ నగర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** హయత్ నగర్ మండల విద్యా వనరుల కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**తలకొండపల్లి సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..1947 ఆగస్టు 15,న దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలన లో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి దివంగత ప్రధానమంత్రి జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలో దివంగత మాజీ హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి,యుద్ధంలో నిజాంను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ప్రసాదించిందని పేర్కొన్నారు.

# చక్రం పల్లిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**మోమిన్ పేట సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని చక్రం పల్లి గ్రామంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ లాంటి ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# విశ్వం నిర్మాణాలను చేపట్టడంలో ముఖ్యపాత్ర



**మొయినాబాద్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** విశ్వకర్మల దేనిని తెలంగాణ తిరుపతిగా పేరందుతున్న చిలుకూరు బాలాజీ అని ప్రధానార్చకుడు రంగ రాజన్ అన్నారు. బుధవారం నాడు మొయినాబాద్ శివాలయ పరిధిలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆయన పూజలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మండల శాఖ అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్, సభాధ్యక్షులు నరసింహ చారి ఏర్పాటు చేసిన యజ్ఞ పూజలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రతి పనిలో విశ్వకర్మల ముందు ఉంటారని గుర్తు చేశారు. దేవాను దేవతలకు సైతం కిరిటాలు తయారు చేయడంలో వాళ్లే ప్రధాన పాత్రకులని తెలిపారు. ఇల్లు నిర్మాణం గానీ చెకుడేమల్లానే విమానాలు గాని ప్రతి ఇంజనీరింగ్ పనిలో వాళ్లదే ప్రధాన పాత్ర అని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పూజలు చేయడం సంఘసేవలో పాల్గొనడం ప్రధాన పాత్ర పోషిస్తున్నరని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి మాజీ డిఎస్పి రాములు స్థానిక నాయకులు షాబా దర్శన్, వెంకటరెడ్డి రాంరెడ్డి, మోహన్ గౌడ్, రాజేష్, మాజీ సంఘ అధ్యక్షుడు కృష్ణమాచార్య, సంఘం నాయకులు పాల్గొని పూజతోపాటు యజ్ఞాన్ని పూర్తి చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యార్థులను ఉన్నత శిఖరాలు చేర్చేది ఉపాధ్యాయులే : ఎం ఈ ఓ కమలాకర్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్ పేట్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమం మండల ప్రజా పరిషత్ హాల్ శామీర్ పే ట్ లో ఎం ఈ ఓ కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు అందరూ మండలంలో ఏడుగురు ఉత్తమ ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టిఏ మెంబర భీమిడి జైపాల్ రెడ్డి విచ్చేసి ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో సన్మనించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, లక్ష్మీ, వెంకట్ రెడ్డి లతో పాటు సంఘ బాధ్యులు టిఎస్‌యుటిఎఫ్ శామీర్పేట మండల అధ్యక్షులు తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి కుమార్, పిఆర్‌టియుటిఎస్ అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి గోపాల్ పిఈటిల అసోసియేషన్ టిఎస్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, టిపిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, టయుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజు, ఎస్‌టియుటిఎస్ శామీర్పేట మండల అధ్యక్షులు సురేందర్ , రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు గ్రహీత భాను ప్రకాష్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు మురళి, ఉపాధ్యాయులు రవీంద్ర చారి , సత్యనారాయణ, శ్రీనివాస్ , మంజుల, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ఎంతో మందికి ప్రాణదానంతో సమానంలి

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి
- ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు



**మొయినాబాద్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** రక్తదానం ఎంతో మందికి ప్రాణదానంతో సమానమని చేవెళ్ల ఎంపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. ఈ శిబిరంలో దాదాపు 200 మంది వరకు బీజేపీ శ్రేణులు ఉత్సహాంగా ముందుకు వచ్చి రక్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్, కంజర్ల ప్రకాష్, జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, ప్రభాకర్రెడ్డి, ఓబీసీ జిల్లా కన్వీనర్ ఎల్లని వెంకటేష్ గౌడ్, బీజేపీ యువ నాయకులు డాక్టర్ వైభవడ్డి, శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రారెడ్డి, నర్సింహ్మారెడ్డి, సహదేవ్ గౌడ్, మాదవరెడ్డి, కుమ్మరి మహేందర్, మండలంలోని వివిద గ్రామాలకు చెందిన బీజేపీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గోన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

**కొడంగల్ ,సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి, జాతిపిత మహాత్మా గాంధీ మరియు రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలను అర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.




# అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి

- అభివృద్ధికి సహకరిస్తాం - అక్రమాలపై నిలదీస్తాం
- బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు మంద సంజీవరెడ్డి

**బోడుప్పల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ప్రోటోకాల్ ప్రకారం కమీషనర్ పాలన కొనసాగించాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు.బుధవారం బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి మున్సిపల్ కార్పొరేషన్ వరకు ర్యాలీగా వెళ్లి నగర కమీషనర్ శైలజని తన చాంబర్ లో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంజీవరెడ్డి రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిదిలో అదికారిక కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులైన స్థానిక ఎంపి,ఎమ్మెల్యేలను కాకుండా అదికార పార్టీకి చెందిన మాజి మేయర్,కార్పొరేటర్ల చేత ప్రారంభోత్సవాలు నిర్వహించడం ఏంటని కమీషనర్ ను ప్రశ్నించారు.పాలక వర్గం సమయం ముగిసింది కాబట్టి మాజి ప్రజాప్రతినిధులను పిలివాలనిపిస్తే అదికార పార్టీ మాజి ప్రజాప్రతినిధులతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజి ప్రజాప్రతినిధులను కూడ పిలవాలని తెలిపారు.ఇలాంటి పొరపాట్లు మరలా పునరావృతం కాకుండ కమీషనర్ చూడాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ల డివిజన్లలలో అభివృద్ధి పనులు చేపడుతలేరని పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు.అభివృద్ధికి సహకరించడానికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటదని అక్రమాలకు పాల్పడితే ప్రశ్నించడంలో కూడ ముందుంటామని పేర్కొన్నారు.అదేవిధంగా కార్పొరేషన్ లో ఎక్కడ చూసిన



అక్రమంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణాలు పెరిగి పోతున్నాయని వాటిని అరికట్టి కార్పొరేషన్ కు రావాల్సిన ఆదాయంపై దృష్టి సారించాలని సూచించారు. కమీషనర్ సానుకూలంగా స్పందించారని చిన్న చిన్న పొరపాట్లు జరిగితే వాటిని మరలా పునరావృతం కాకుండా చూస్తామని ప్రోటోకాల్ ప్రకారం నడుస్తామని తెలిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రదాన కార్యదర్శి మీసాల కృష్ణ,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,కాటపల్లి రామచంద్రారెడ్డి,కొత్త చక్రపాణి గౌడ్,బందారం శ్రీదర్ గౌడ్,చంటి శ్రీను,రాసాల మహేష్ యాదవ్,ఉప్పరి విజయ్,పులకండ్ల కీర్తన్ రెడ్డి, జనిగె శివ యాదవ్,తాల్క శత్రజ్ఞ,సామల మనోహర్ రెడ్డి,చిన్నింగల వినయ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

# గత పాలకుల నిర్లక్ష్యంతో అసంపూర్తిగా చెంగిచెర్ల రోడ్డు పనులు

- త్వరలో తిరిగి ప్రారంభం కానున్న రోడ్డు పనులు
- బోడుప్పల్ నగర మాజి మేయర్ అజయ్ యాదవ్ వెల్లడి

**బోడుప్పల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ...గత బీఆర్ఎస్ పార్టీ పాలకుల నిర్లక్ష్యం వలన చెంగిచెర్ల - చర్లపల్లి ప్రదాన రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిచాయని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజి మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. చెంగిచెర్ల నుండి చర్లపల్లి ప్రధాన మార్గాన్ని ప్రారంభించి వదిలేసిన రోడ్డు పనులు తిరిగి ప్రారంభించడానికి బుధవారం కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ హెచ్ఆర్డీసిఎల్ ఈఈ,డీఈలతో కలిసి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ వరంగల్ హైవే నుండి చర్లపల్లి పారిశ్రామిక కేంద్రానికి వెళ్లే ప్రదాన రాహదారి ఇదేనని అదేవిధంగా అత్యాదునికంగా ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వేస్టేషన్ రోడ్డు కూడ ఇదే కావడం నిత్యం రద్దీగా మారుతుందని తెలిపారు.గత పాలకుల నిర్లక్ష్యం అలసత్వమేనని అన్నారు



.మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ చొరవతో అధికారులు ఈ రోజు రోడ్డును పరిశీలించి త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,కో ఆప్షన్ మాజీ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్ పాల్గొన్నారు.

## 108 సిబ్బంది సేవలు ఎంతో అభినందనీయం

**మొయినాబాద్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** 24 గంటలు ప్రజలకు ఏ ఆపద వచ్చిన వెంటనే అక్కడికి చేరుకొని ఆసుపత్రులకు తీసుకువెళ్లే 108 సిబ్బంది సేవలు అభినందనీయమని వారు భగవంతునితో సమానమని హిమాయత్ నగర్ అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్షుడు కట్టమీది శ్రీను పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో 108 సిబ్బందికి హిమాయత్ నగర్ చౌరస్తాని అంబేద్కర్, బాబు జగ్జీవన్రాం విగ్రహాల ముందు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యకుడు కట్టమీది శ్రీను 24 గంటలు ప్రజలకు ఏ ఆపద వచ్చిన చికిత్స అందిస్తూ ఆసుపత్రులకు తరలిస్తూ వారు చేస్తున్న సేవాలు అభినందనీయమన్నారు. 108 సిబ్బంది భగవంతునితో సమానమని తెలిపారు. ఉద్యోగం అనే కాకుండా సమాజికంగా వారు ఎంతో ఓపికతో సేవాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి వారిని మనం గౌరవించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఫైలు శ్రీదర్, కట్టమీది ప్రకాష్, షాబాద్ దర్శన్, బుర్రకాయల మహేష్ ముదిరాజ్, కంజర్ల శివయ్య, కట్టమీది రాకేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## విఠలేశ్వర ఆలయంలో శంకర్‌పల్లి బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు



**శంకర్‌పల్లి సెప్టెంబర్ 17(జనంసాక్షి):** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లి మండల, మున్సిపల్ బిజెపి నాయకులు పట్టణ పరిధిలోని విట్ట లేశ్వర ఆలయంలో గల హనుమాన్ కి ప్రత్యేక పూజలు చేశారు.మోదీ నాయకత్వంలో దేశం ఇంకా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరుకున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ ఎల్లకొండ నర్సింలు,మాజీ ఎంపీపీ నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి,మున్సిపల్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్,నాయకులు కాశీనాథ్, వీరప్ప, పండిత్ రావు గౌడ్, ప్రవీణ్, వెంకటేష్, రాజేష్ గౌడ్ ఉన్నారు.

## చేవెళ్లలో ఆరోగ్య మహిళ

# శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం ప్రారంభం

**చేవెళ్ల, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** చేవెళ్లలో ఆరోగ్య మహిళ – శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కారయక్రమంలో ఆయన మాట్లాడుతూ...మహిళ ఆరోగ్యం బలపడితేనే కుటుంబం సుస్థిరంగా నిలుస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ కుటుంబానికి బలం, సమాజానికి శక్తి అవుతుందని పేర్కొన్నారు. మహిళలకు పౌష్టికాహారం, వైద్య సదుపాయాలు అందించడంతో పాటు వారిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడం అత్యవసరమని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి కట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలు ఆలోచింప చేసేవిధంగా దేశంలో పెద్దమొత్తంలో జీఎస్టీ ధరలు తగ్గిం చనున్నారని చెప్పారు. జీఎస్టీ ధరలు తగ్గడంతో అన్ని రకాల వస్తులు దరలు తగ్గనున్నాయని చెప్పారు. 2047 సం వత్సరం వరకు వికాసిత్ భారత్ తయారు అవుతుందన్నారు. దేశ ప్రజలందరు వికాసిత్ భారత్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేందమోధీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దుసుకపోతుం దన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నుంచి ఏడాదికి 12 లక్షల మంది విదేశాలకు వెళ్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమం పథకాలు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకుసాగుతుందన్నారు. ప్రజలందరు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమజాన్ని మార్చే మహశక్తి ప్రధాన మంత్రి నరేం ద్రమోదీకి ఉందన్నారు. అంతకు ముందు రంగారెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ అధికారి వేంకటేశ్వర్రావు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 2వ తేదీ వరకు అన్ని ఆసుపత్రుల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో



168 క్యాంపులు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. మహిళలకు, చిన్నపిల్లలకు వచ్చే వ్యాధులను గుర్తించాలని ప్రభుత్వం ఉద్దేశ్యం అన్నారు. వైద్యక్యాంపుల్లో అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహించి వారికి న్యూట్రిషన్ కిట్లను అందించడం జరుగుతుందన్నారు. భృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్. రత్నం, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల డిప్యూటి డిఎంహెచ్వో నాగేంద్రబాబు, జిల్లా మెడికల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి మమ్మద్ షఫీద్దీన్, వైద్యులు రాజేంద్రప్రసాద్, పద్మావతి, బీజేపీ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, డా.మల్గారి వైభవ్ రెడ్డి, దేవుని శర్వలింగం, శ్రీనివాస గుప్త, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణగౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, మున్సిపాల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాస్, శంకర్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

- ఎగిరిన మువ్వన్నెల జెండా



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** సెప్టెంబరు 17 ను ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మండల వ్యాప్తం గా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశా లలు గ్రామపంచాయతీలలో ఘనంగా నిర్వహి ంచారు.మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథ మికోన్నత పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం కార్యక్ర ˇమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వెంకట్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ అంజిల్ రెడ్డి,మాజీ ఎస్ఎంసి చైర్మన్ అనంతయ్య,పూర్వ విద్యార్థి సుభాన్, ఉపాధ్యాయులు సర్దార్, కిషన్, జ్యోతి,ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**మోమిన్ పేట సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని మోరంగపల్లి గ్రామంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మొరంగపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి రాణి జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో ప్రజా పాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించామని అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ లాంటి ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## స్వయం ఉపాధి నిర్ణయం అభినందనీయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి):** యువత స్వయం ఉపాధి నిర్ణయం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి అన్నారు.బుధవారం పట్టణ సమీపంలోని ఎస్ఆర్ఎస్ హెూటల్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి దంపతులు రాకతో ఎస్ఆర్ఎస్ హెూటల్ యాజమాన్యం శ్రీరామ్ రెడ్డి దంపతులకు సాదరంగా ఆహ్వానం పలుకుతూ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ. కస్టమర్లు దైవంతో సమానమని అన్నారు. అదేవిధంగా సూచి శుభ్రతను పాటించాలని సూచించారు. కస్టమర్ల పట్ల సహనంతో మెలగాలని అన్నారు.ఎస్ ఆర్ఎస్ హెూటల్ యాజమాన్యానికి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.ఎస్ హెూటల్ యాజమాన్యం లక్ష్మణ్ ,చక్రపాణి, తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

### యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి



**యాచారం,సెప్టెంబర్15, (జనంసాక్షి):** శాంతి భద్రతలకు ప్రజల సహకరించాలని విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం యాచారం మండల పరిధిలోని మొగోళ్ళు వంపు వైన్స్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ కార్యక్రమం చేపట్టారు. అందులో కొందరిని మద్యం సేవించినట్లు గుర్తించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. నేడు రోడ్డు ప్రమాదాలలో ముఖ్యంగా మద్యం సేవించిన వారితోనే అధికంగా జరుగుతు న్నాయని పేర్కొన్నారు. మద్యం తాగడం వల్ల తనకే కాకుండా ఇతరులకు హాని కలిగించే పరిస్థితి నెలకొందని వీలు అయినం తవరకు ఇంటి వద్ద మద్యం సేవించాలని సూచన చేశారు. వాహనాలను చిన్నపిల్లలకు ఇవ్వడం నేరం అని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడపరాదని తెలిపారు. ఎస్సై సత్యనారాయణ, ఏఎస్ఐ, సిబ్బంది తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

## హెచ్ఐసీసీలో ఘనంగా 24వ ఇంధన సామర్థ్య సమ్మిట్




**ఖైరతాబాద్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** భారత పరిశ్రమల సమాఖ్య గ్రీన్ బిజినెస్ సెంటర్(సీఐఐ–జీబీసీ) భారత దేశంలోనే అతిపెద్ద ఇంధన సామ ర్థ్యంపై సదస్సు అయిన 24వ ఇంధన సామర్థ్య సమ్మిట్ను ఈనెల 16 నుంచి 18 వరకు హైదరా బాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ) లో నిర్వహిస్తోంది. ఇంధన సామర్థ్యం ద్వారా తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు పరివర్తనను వేగవంతం చేయడం అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సమ్మిట్లో ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ చైర్మన్, డాన్ఫాస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్యక్షుడు రవిచంద్రన్ పురుషోత్తమన్, యూఎన్ఐడిఓ ఉప ప్రాంతీయ కార్యాలయం డైరెక్టర్ క్రిస్టియానో పాసిని, 2,500 మందికి పైగా ప్రతినిధులు, 100 మందికి పైగా ప్రముఖ వక్తలు, ప్రభుత్వం, పరిశ్రమ, అంతర్జా తీయ సంస్థలు, విద్యాసంస్థలకు ప్రాతినిధ్యం వహి స్తున్న 100 మందికి పైగా ప్రదర్శనకారులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



**బోడుప్పల్ సెప్టెంబర్ 17(జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్ పరిదిలోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మాజి మేయర్ అమర్ సింగ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దీవెనలు నగర ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం అందమైన ఆలయాన్ని నిర్మించి నందుకు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసి,ఇంకా మిగిలిన పనులను పూర్తి చేసి ముందుకు కొనసాగాలని సూచించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావ డానికి మాజీ కార్పొరేటర్ స్వాతి కృష్ణగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణగౌడ్, పర్వతాపురం గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి దుబ్బాక జైహింద్ గౌడ్,సహదేవ్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ సన్మానించారు.

## కేశంపేట తహసిల్దార్ గా రాజేందర్ రెడ్డి



**కేశంపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** మండల నూతన తహ సిల్దార్గా టి. రాజేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలో సెక్షన్ సూపరెండెంట్గా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వ హిస్తు న్న తహసిల్దార్ ఆజాం అలీ కొందుర్గు మండలానికి బదిలీ అ య్యారు. నూతన తహసిల్దార్కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. మండల వాసులకు మెరుగైన సేవలు అం దించేందుకు వంతు కృషి చేస్తానని రాజేందర్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పథకాల పై అవగాహన సదస్సు



**కొడంగల్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో మహిళా సమాఖ్య భవనంలో ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ సవస్థ ఆద్వర్యంలో మహిళలకు. ప్రభుత్వ పథకాల పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో ఉషా రాణి రావడం జరిగింది కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతు. మహిళలు చైతన్యం కావాలి. సమాజంలో. ఉన్న. బాల్యవివాహాలు మూఢనమ్మకాలు. నమ్మకుండా. ఉండాలి అని. ప్రతి మహిళ. పిల్లలను. చదివించాలి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించాలి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు గురించి తెలుసుకోవాలని అన్నారు. కొడంగల్ ఏపిఎం గోపాల్ మాట్లాడుతూ ఓఎంఐఆఫ్ వర్క్ చేస్తుంది మా సహకారం అందిస్తామన్నారు. ప్రతి మహిళ. సంఘంలో ఉంటే గౌరవం ఉంటుంది లోన్ సౌకర్యం కల్పిస్తుంది దానితో మన. కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లా కోఆర్డినేటర్ కే. నారాయణ మాట్లాడుతు ఓఎంఐఆఫ్ ఉమ్మడి జిల్లాలో 350 గ్రామాల్లో జోగిని వ్యవస్థ నిర్మూలన మహిళల సంక్షేమం ఆరోగ్యా సమస్యలపై పనిచేస్తుందని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు. ఓఎంఐఆఫ్ మండల కోఆర్డినేటర్. ఈశ్వప్ప. ఈశ్వరమ్మ కమ్యూనిటీ ఆరోగ్య కార్యకర్తలు విజయలక్షమి. భాగ్యామ్మ. అనంతమ్మ బాబామ్మ బొమ్రాస్పెట్. కొడంగల్. మండల లా మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**బోడుప్పల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్స వాన్ని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్యేక అధికారి ఎస్.పంకజ హాజరై జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో వచ్చిన సమస్యలను చాలా వాటని పరిష్కరించామని ప్రజల కు చేరువగా అధికారులు ఉంటారని తెలిపారు. అనంతరం కార్యాల యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించి పాముఖ్యతను వివరిం చారు. మన పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం, సమాజ అభివృద్ధి ,పర్యావరణ స్థిరత్వం కోరకు ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛత ర్యాలీతో పాటు స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎస్.పంకజ, కమిషనర్ ఎ.శైలజా, అసిస్టెంట్ కమీషనర్ శ్యామ్ సుందర్ రావు,మేనేజర్ ప్రవీణ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ బి.నారాయణ రెడ్డి,అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**దోమ సెప్టెంబర్ 17 (జనంసాక్షి.):** బుధవారం నాడు ప్రాథమిక పాఠశాల కొండాయిపల్లియందు ప్రజా పాలన దినోత్సవం వేడుకలను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిపూర్ణ మేడమ్ ఘనంగా నిర్వహిం చారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలకుఎల్ ఇడిటి. వి బహుకరించిన గ్రామ పెద్దలు ఆనంద్ గౌడ్ (ఏఎస్ఐ) ని విద్యార్థులకు టై,బెల్ట్ ,ఐడి కార్డులు బహుకరించిన శ్రీకాంత్ రెడ్డి(వీఆర్ ఓ ) పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిపూర్ణ, విద్య అధికారి వెంకట్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులులాల్యా నాయక్ , జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బడేంపల్లి ప్రధానోపాధ్యాయులు శివ ప్రసాద్ , మండల ప్రజా పరిషత్ పాఠశాల దిరసంపల్లి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కేశవులు తో కలిసి సన్మానించారు.



# నిజాం పాలనకు వ్యతిరేకంగా మట్టి మనుషుల తిరుగుబాటు

- నిజాం రాచరిక పాలన రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతంరంగు పుయ్యవద్దు
- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాతాళ్ల జంగయ్య



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలల్లో భాగంలో ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామటి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాతాళ్ల జంగయ్య హాజరై మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువు లాంటి దోపిడీ దారులకు కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. మాతృభాష కోసం,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు దిక్కర స్వరం బాంచన్ దొర కాల్మొక్త అన్న వ్యక్తి మనిషి దొర ఏందీ రో నీ దొరతనం ఏందిరో అంటూ బంధువులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమిది. హైదరాబాద్ సంస్థానం రాజు ముస్లిం అయినప్పటికీ జమీందారులు జాగీర్ దారులు,భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాముకు మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం మహిళలను వస్త్రాలుగా లేకుండా ఊరేగింపులుగా చేయడం,బతుకమ్మలు ఆడించడం,మానభంగాలు చేయడం వంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందారులు జాగిర్దారులు,దేశముకులలో హిందువులు ఉన్నారు. ముస్లింలు ఉన్నారు. ఇదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లింల జీవితాలలో ఎటువంటి మార్పు లేదు తెలంగాణ భూస్వామ్యం ముస్లింలు కేవలం 2000 కుటుంబాలే కాగా పేద ముస్లింలు లక్షలాదిమంది ఉన్నారు. ఇందులో 20 లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉండేవారు. ఈరోజు ఈ పోరాటం తోటి ఎలాంటి సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని మత ఉన్మాదంగా మతోన్మాదంగా హిందూ ముస్లిం చరిత్రగా చరిత్రను వక్రీకరిస్తున్నారు. ఇదే బిజెపి ఆర్ఎస్ఎస్ ఈనాడు స్వతంత్ర ఉద్యమంలో కూడా పాల్గొనలేదు,తెలంగాణ సాయుధ పోరాటం లో ఆర్ఎస్ఎస్ ఊసే లేదు దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవాలని ప్రజలు నిరంతరం చైతన్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాసు, శాఖ కార్యదర్శులు పల్లపు విఘ్నేశ్, జంగిలి రాజశేఖర్, సిపిఎం నాయకులు దాసు, సురేష్, జె. రవి, బిక్షపతి, మహాకాళీ, దేశపాక జంగయ్య, శ్రీను, వినయ్ కుమార్, నర్సింహా, యాదయ్య, శివ, స్వామి, బిక్షపతి, భానుప్రకాష్, పల్లపు హన్మంత్, సుధాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో మహోన్నతమైన ప్రజా పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం

- సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్



**బోడుప్పల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** చరిత్రలోనే మహోన్నతమైన ప్రజా పోరాటం తెలంగాణ సాయుధ పోరాటమని మేడిపల్లి మండల సీపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ చౌరస్తాలో రచ్చ కిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట విలీనం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ సాయుధ పోరాట వీరులకు జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న రాగా హైదరాబాద్ సంస్థానంలో 1948 సెప్టెంబర్ 17న దాదాపు ఒక సంవత్సరం తరువాత మువ్వన్నెల జెండా ఎగిరిందని,ఆ నడుమ కాలంలో ప్రజోద్యమం ఉధృతంగా కొనసాగుతున్న క్రమంలో ఆంధ్ర మహాసభ ప్రతినిధిగా రావి నారాయణరెడ్డి, కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధిగా బద్దం ఎల్లారెడ్డి,ఎఐటియుసి ప్రతినిధిగా మద్దూం మహిమద్దీన్ లు 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చినారు. నిజాం నవాబులకు భూస్వాములకు, ప్రైవేట్ సైన్యంగా ఉన్న ఖాసీం రాజ్వి నేతృత్వంలోని రజాకార్లపై ప్రజలు ఎర్రజెండా పట్టుకొని తిరగబడ్డారని,వారి తుపాకి గుళ్ళకు, ఒడిసెతో,కారాలతో ఎదురు తిరిగారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ దళాలు ప్రజలకు దిశా నిర్దేశం చేస్తూ దొరలకు, భూస్వాములకు కబంధ హస్తాల నుంచి ఒక్కొక్క గ్రామాన్ని విముక్తి చేస్తూ 3 వేల గ్రామాలలో 10 లక్షల ఎకరాలను ప్రజలకు పంచిన ఘన చరిత్ర ఆ పోరాటానిది. దాదాపు 4,500 మంది తెలంగాణ నేల తల్లికి అర్పణ చేసి పోరాట సమిదలై తెలంగాణ నేలను ఎర్రటి నేలగా మార్చి నెత్తుటి అక్షరాలతో చరిత్రలో లిఖించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేడిపల్లి మండల సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శిలు సిహెచ్ మాధవి, జి నాగరాజు, ఏఐటిసి మండల కార్యదర్శి దండు రమేష్, బికేఎంయు మండల కార్యదర్శి కే మహాలక్ష్మి, మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, ,సరిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివాస్ వేడుకలు



**దోమ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ మండల పరిధిలోని ఐనాపూర్ పాఠశాలలో బుధవారం నాడు హిందీ దివాస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీ, క్విజ్ కాంపిటీషన్ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు చంద్ మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగింది. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు నైముద్దీన్ పాఠశాల విద్యార్థులకు 5000 రూపాయల విలువ గల పుస్తకాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బల్వంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పెద్దేముల్ సెప్టెంబర్ 17(జనంసాక్షి):** ఇటీవల గుండెపోటుతో మరణి ంచిన మాదారం బల్వంత్ రెడ్డి కుటుంబాన్ని తాండూర్ ఎమ్మెల్యే బు య్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరామ ర్శించారు. పెద్దేముల్ మండల పరిధిలోని గోపాల్ పూర్ గ్రామంలో గల మాదారం బల్వంత్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మాదారం బల్వంత్ రెడ్డి గుండెపోటుతో మరణించడం బాధాకరమని,ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ సాయిని నారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మహిపాల్ రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి,మాదారం సంజీవ రెడ్డి,ఉప్పరి మల్లేశం ,సర్దార్ ఖాన్,గోపాల్ పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు మహేష్, టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ఎండి. రియాజ్,పాల్గొన్నారు.

# పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం



**దోమ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** దాతల సహకారంతో దోమ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తామని దోమ మండల ఎంఈవో వెంకట్ అన్నారు. ఈరోజు దోమ మండలంలోని ఊట్ పల్లి గ్రామంలో నిర్వహించిన "టై బెల్ట్ ఐడి కార్డ్" పంపిణీ కార్యక్రమంలో మరియు గతంలో పనిచేసిన ఉపాధ్యాయులకు నిర్వహించిన "ఆత్మీయ వీడ్కోలు" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దోమ మండల ఎంఈవో వెంకట్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల ఊట్ పల్లి గ్రామంలో గతంలో 7 సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది పాఠశాలలో పనిచేసి పెద్దేముల్ మండలంలోని గోపాల్ పేట్ స్కూలుకు పదోన్నతి పై వెళ్ళిన "చంద్రశేఖర్ రెడ్డి" దోమ మండల ఎంఈవో వెంకట్ మరియు పాఠశాల యాజమాన్యం మరియు గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన సేవలను అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు తనవంతు చిరు కానుకగా చంద్రశేఖర్ రెడ్డి 10000/-వేల రూపాయలతో విద్యార్థులకు లు పంపిణీ చేశారు. అనంతరం ఊట్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరవ"పట్లోళ్ల రాజేష్ రెడ్డి" గారు పాఠశాల విద్యార్థులకు "టై బెల్ట్ ఐడి కార్డ్" ఇప్పించారు. ఈసందర్భంగా వారిని మండల విద్యాశాఖాధికారి ఎంఈవో వెంకట్ సార్ గారు రాజేశ్ రెడ్డి గారిని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. అనంతరం పాఠశాలలో గతంలో పనిచేసి బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులను కూడా గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్లయ్య, గ్రామ మాజీ సర్పంచ్ మామిళ్ల నర్సింలు , పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, పాఠశాల కమిటీ చైర్మన్ రాధ, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ బండి శ్రీనివాస్, రిపోర్టర్ గుగ్గిల రాము, గ్రామంలోని ఉపాధ్యాయులు అనంతయ్య, సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఇలియస్, మనోరమ, లక్ష్మీబాయి, చంద్రకళ, నాగజ్యోతి, మనోహర తదితరులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు...

# వివాహిత మహిళ మృతి



**కోట్ పల్లి సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** కోట్ పల్లి మండలం నాసన్ పల్లి గ్రామానికి చెందిన తెలుగు అనసూజ(38) వివాహిత మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. బిక్షపతి గత 20 సంవత్సరాల క్రితం అనసూజ తో వివాహం జరిగింది. వాళ్లకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనసూజ భర్త బిక్షపతి మధ్యానికి బానిసై తరచూ భార్యతో గొడవ పెట్టుకోవడంతో మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది విషయం తెలుసుకున్న స్థానికులు హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా బుధవారం తెల్లవారు సమయంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనుసూజ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కోట్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవ పరీక్ష నిమిత్తము మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పూర్తిచేసి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

## నార్సింగ్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** నార్సింగి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పురపాలక సంఘం కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ బ్రోచర్లను శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, మేనేజర్ నాగేందర్,మున్సిపల్ ఏఈఈ శ్రీనివాస్, డిఈఈ నరేష్ కుమార్ లతో కలిసి విడుదల చేశారు. ఆ తర్వాత జాతీయ పతాకావిష్కరణలో స్వచ్ఛత పరిశుభ్రత తడి పొడి చెత్త పై మున్సిపల్ అధికారులు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ నా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



**కొడంగల్ ,సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొడంగల్ మండలం అంగడి రాయిచూరు గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ జెండా ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, బి.రాములు, ప్రతాప్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, సుక్కయ్య, సతీష్, బుగ్గప్ప,బాను ప్రకాష్, పకీరప్ప, పెంటప్ప,రవి పాల్గొన్నారు.

## అల్వాల్‌లో మహిళల ఆరోగ్య శిబిరాలకు శ్రీకారం



**అల్వాల్, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ప్రారంభమయ్యాయి. "మహిళల ఆరోగ్యం-శక్తివంతమైన కుటుంబాలు" అన్న నినాదంతో కేంద్ర ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్వస్థ నారీ- సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమాగౌరి శిబిరాలను ఆరంభించారు. కార్యక్రమానికి డీసీఎచ్ఎస్ సునీత, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాధ, అసిస్టెంట్ కమిషనర్ యాదగిరి తదితరులు హాజరయ్యారు. ఈ శిబిరాల్లో గైనకాలజీ, పిల్లల వైద్యం, నేత్ర, దంత, చర్మ, ఈఎన్?టి, సైకియాట్రీ సేవలు అందిస్తారు. బీపీ, షుగర్, క్యాన్సర్, రక్తహీనత పరీక్షలు నిర్వహిస్తారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ప్రత్యేక పరీక్షలు, మందుల పంపిణీ, కౌన్సెలింగ్ సదుపాయాలు కల్పిస్తారు. అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు రిఫరల్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

## జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్‌కి వినతి పత్రం అందజేసిన

కీసరి నర్సిరెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని శారద నగర్ ఫేస్త్రి రోడ్డు నెంబర్ 28లో అక్రమ నిర్మాణాన్ని సరిచేయాలని చెప్పి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రాన్ని సిపిఎం డివిజన్ కమిటీ పక్షాన వారి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భం గా సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈ ఈ తో మాట్లాడి రోడ్డు పరిశీలించాలని చెప్పి చెప్పగా ఆరుగురు బృందం వచ్చి రోడ్డును పరిశీలించారు. డేడ్ ఎండ్ రోడ్డు లో నీరు నిలవ ఉండేదాన్ని పరిశీలించి, నీరు నిలవకుండా రోడ్డు వేస్తామని వారు వాగ్దానం చేశారని వారు అన్నారు. అక్రమంగా నిర్మాణం చేసిన దానిపై చర్య తీసుకుంటామని ఆ ప్రాంతం లో రోడ్డు నిర్మాణంలో జరిగిన లోపాలను సరి చేస్తామని డిప్యూటీ కమిషనర్ చెప్పారని వారు తెలిపారు. ఆ నిర్మాణంలో జరిగిన అవకతవకలను మొత్తం వివరించగా దాన్ని పరిశీలించుటకు వెంటనే ఈ ఈ, డి ఈ, ఏ ఈ, వర్క్ ఇన్స్పెక్టర్ వచ్చి పరిశీ లించారు. సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసి రోడ్డు నిర్మాణం లోపాలను సరిచేసే విధంగా ప్రజలందరం సిద్ధంగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి లోపాలను గుర్తించిన అధికారులకు, డిప్యూటీ కమిషనర్ కు సిపిఎం డివిజన్ కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం హయత్ నగర్ శాఖ కార్యదర్శి మూషం నరహరి, సత్యనారాయణ, ప్రసన్న, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ బైపాస్ చౌరస్తా వద్ద నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో భవన, ఇతర కార్మికులకు లేబర్ కార్డులను అందించే విధంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..

## మానవాళి మనుగడ సాగాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**మొయినాబాద్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** మానవళి మనుగడ సాగాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటవలసిన అవసరం ఎంతైనా ఉందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం నాడు మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రామానంద ట్రస్ట్ ఆవరణలో మొక్కలు నాటేందుకు ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణ చెందాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటితే కాలుష్యాన్ని దూరం చేయడంతో పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని దానికి పార్టీలకతీతంగా అందరూ తోడై కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎమ్మెల్సీ వాణిదేవి తోపాటు నాయకులు షాబాద్ దర్శన్ రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి శ్రీనివాస్ పల్లగోల్ల అశోక్ యాదవ్ ప్రజాప్రతినిధులు యువకులు పెద్ద పాల్గొన్నారు.

## అనాజ్ పూర్ రైతులు సాయుధ రైతాంగ పోరాట వారసులే : బి.వి. రాఘవులు



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** అనాజ్‌పూర్ రైతులు సాయుధ రైతాంగ పోరాట వారసులేనని సిపిఎం కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం పోరాడే ప్రతి పేదవాడూ సాయుధ రైతాంగ పోరాట వారసుడేనని స్పష్టం చేశారు. రైతులు, కూలీల కోసమే ఎర్రజెండా పుట్టిందని గుర్తుచేశారు. "పేదవారు కష్టాల్లో ఉన్నారని తెలిస్తే చాలు, ఎర్రజెండా అక్కడ నిలబడుతుంది. కానీ ప్రజల కష్టాలను పట్టి ంచుకోని బూర్జువా పార్టీలకు ఈ పోరాటంతో ఎలాంటి సం బంధం ఉండదు" అని రాఘవులు విమర్శించారు. అనాజ్ పూర్ రైతుల కోసం స్థానిక సిపిఎం నాయకులు లాఠీలకైనా, జైలుకైనా సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని రాఘవులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపి ఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి ఈ. నర్సింహ్మ, నాయకులు గుండె శివకుమార్, ముత్యాలు, బాలరాజు, మహేష్, శ్రీశైలం, బిక్షపతి, రవిందర్, శ్రీనివాస్, రాములు, జంగయ్య, ఊషయ్య పాల్గొన్నారు.